TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 127 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.01.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## పోటెత్తిన అభ్యర్థులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు చివరిరోజు పోటెత్తారు. నామినేషన్ల దాఖలుకు శనివారం సాయంత్రం ఐదు గంటల వరకే తుది గడువు ఉంది. కానీ ఆ టైంకి భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో క్యూలైన్లలో ఉన్నారు. దీనితో వారందరికీ టోకెన్లు ఇచ్చి, అర్ధరాత్రి వరకు అధికారులు నామినేషన్లు స్వీకరిస్తూనే ఉన్నారు. సహజంగా ఎన్నికల్లో పోలింగ్ టైంకు ఎంతమంది ఓటర్లు ఉంటే, అంతమందికి అవకాశం కల్పిస్తారు. దీనితో పోలింగ్ అర్ధరాత్రుళ్లు వరకు కొనసాగుతుంది. కానీ 'పంచాయతీ' పోరులో నామినేషన్లు వేసేందుకే అభ్యర్థులు అర్ధరాత్రిళ్ళ వరకు క్యూలైన్లలో వేచి ఉండటం గమనార్హం. తొలివిడత 'పంచాయతీ' 189 మండలాల్లో, 4,236 గ్రామాల్లో, సర్పంచ్ పదవుల కోసం శుక్రవారంనాటికి 8,198 మంది, 37,440 మంది వార్డు సభ్యుల ఎన్నిక కోసం కేవలం 11,502 మంది మాత్రమే నామినేషన్లు వేశారు. పార్టీల మద్దతు ఎవరికి ఇస్తారో లెక్క తేలకపోవడంతో చివరి రోజైన శనివారం ఆశావహులు అందరూ నామినేషన్ల దాఖలుకు క్యూ కట్టారు. దీంతో అధికారులు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరిస్తున్నారు.

ఇక పార్టీల నేతలు చివరి నిముషంలో వార్డు సభ్యుల్నీ అలెర్ట్ చేశారు. దీనితో ముందస్తుగా అక్కడ కూడా ఆశావహు లంతా నామినేషన్లకు 'క్యూ' కట్టారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో సర్పంచి, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 8 గంటల తర్వాత కూడా కొనసాగుతూనే ఉంది. జినుగుర్తి క్లస్టర్ కేంద్రంలో జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, ఉదండా పూర్, గుండ్లమడుగుతండా, మైసమ్మతండా అభ్యర్థులు, సిరిగిరిపేటలో అల్లాపూర్, సిరిగిరి పేట్, వీరారెడ్డిపల్లి, రాంపూర్, రాంపూర్ తండాకు చెందిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పిం చేందుకు 'క్యూ'లో ఉన్నారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 తర్వాత కూడా ఇక్కడ నామినేషన్ల ప్రక్రియ కొనసాగు తున్నదని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ కేంద్రంలో చీకటిపడిన తర్వాత కూడా ఓటర్ల తరహాలో అభ్యర్థులు క్యూలైన్లలో నిలుచుని ఉన్నారు. జినుగుర్తి క్లస్టర్ కేంద్రంలోనూ ఫ్లడ్‌లైట్ల వెలుతురులో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. మొత్తం నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయ్యేందుకు అర్ధరాత్రి దాటుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్తి వివరాలు ఆదివారం తెల్లవారుజామునకు కానీ వెల్లడించలేమని తేల్చిచెప్తున్నారు.



ఈ నేపథ్యంలోనే ఎన్నికల అధికారులు ఆదివారం నామినేషన్ల పరిశీలన పూర్తిచేసి, అర్హులైన అభ్యర్థుల్ని ప్రకటిస్తారు. డిసెంబర్ 1న అనర్హుల అప్పీళ్లకు అవకాశం ఇస్తారు. 2వ తేదీ అప్పీళ్లు పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంది. అది పూర్తయ్యాక, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. ఆ తర్వాత ఆరు రోజులపాటు అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేసుకుంటారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 11న పోలింగ్, అదేరోజు మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్, విజేతల ప్రకటన, ఆ వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక చకచకా జరుగుతాయి. ఏకగ్రీవాల కోసం అనేక గ్రామాల్లో చివరి వరకు నామినేషన్లు దాఖలు చేయలేదు. పలుచోట్ల 'లెక్కలు' తేలకపోవడంతో అభ్యర్థులు చివరి నిముషంలో నామినేషన్ల దాఖలుకు 'క్యూ' కట్టినట్టు సమాచారం. డిసెంబర్ 3న ఏ గ్రామంలో ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉంటారనే విషయంపై స్పష్టత వస్తుంది. అప్పటి వరకు అభ్యర్థుల దాగుడుమూతలు కొనసాగుతూనే ఉంటాయి!! .

నేటి నుంచి రెండో విడత నామినేషన్ల స్వీకరణ

రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రకటించిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా 193 మండలాల్లో 4,333 గ్రామపంచాయతీలు, 38,350 వార్డులకు ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. దీనికి తుది గడువు డిసెంబర్ 2 వరకు ఉంది.

## నేషనల్ హెరాల్డ్ కేసు.. సోనియా, రాహుల్‌పై కీలక ఎఫ్ఐఆర్ దాఖలు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసు విభాగం స్పందించింది. కాంగ్రెస్ కీలక నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఢిల్లీ పోలీసు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసింది. వీరితో పాటు మరో ఏడుగురిపై కూడా ఎఫ్ఐఆర్‌లు దాఖలు అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ పత్రిక నేషనల్ హెరాల్డ్ సంబంధిత నిధుల్లో బదలాయింపులు ఇతరత్రా ఆర్థిక నేరాలు జరిగాయనే కోణంలో ఇడి రంగంలోకి దిగింది. దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే ఈ విషయంపై ఇడి నుంచి తమకు అందిన ఫిర్యాదు మేరకు ఇప్పుడు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసినట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. గాంధీలు ఇతరులపై తమకు అక్టోబర్ 3వ తేదీనే ఫిర్యాదు అందిందని వివరించారు. ఇప్పుడు ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లను దాఖలు చేశారు. క్రిమినల్ కుట్ర, ఆస్తుల దుర్వినియోగం, నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, చీటింగ్‌కు సంబంధించిన 420 వంటి సెక్షన్ల పరిధిలో ఇప్పుడు సోనియా , రాహుల్ ఇతరులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లు దాఖలు అయిన వారిలో కాంగ్రెస్ ప్రముఖులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, సామ్ పిట్రోడా, యంగ్ ఇండియా, డోటెక్స్ మార్కండైజ్ లిమిటెడ్, డోటెక్స్ ప్రమోటర్ సునీల్ భండారితో పాటు అసోసియేటెడ్ జర్నలిస్టు లిమిటెడ్ (ఎజెఎల్) పేర్లు ఉన్నాయి. వీరిని నిందితులుగా చేర్చారు. కాగా ఆస్కార్ ఫెర్నాండెజ్, మోతీలాల్ వోరాలు మృతి చెందారు. నిందితులు తమ వంతుగా రూ 50 లక్షలే చెల్లించి ఎజెఎల్‌కు చెందిన రూ 2500కోట్ల విలువైన ఆస్తులపై అధికారం పొందారని, ఈ క్రమంలో ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో మనీలాండరింగ్ జరిగినట్లు గుర్తించామని ఇడి తెలిపింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు స్పందించారు. ఈ కేసులో పోలీసు ఎఫ్ఐఆర్ దాఖలు కావడంతో సంబంధిత నిందితులను పోలీసులు అరెస్టు చేసే అధికారం ఉంటుంది. ఈ విషయంపై కాంగ్రెస్ వర్గాలలలో కలవరానికి దారితీసింది. ఇడి కేసుకు సంబంధించి డిసెంబర్ 16వ తేదీన తదుపరి విచారణ జరుగుతుంది. ఈలోగా ఢిల్లీ పోలీసుల ఎఫ్ఐఆర్ దాఖలుపై న్యాయస్థానం స్పందన వెలువడాల్సి ఉంది.

## సిఎం రేవంత్ జిల్లాల పర్యటన ఆపాలి.. ఎన్నికల సంఘానికి కవిత ఫిర్యాదు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలు చేయడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. పట్టణ ప్రాంతాల్లో సిఎం పర్యటనలకు.. ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు గ్రామాల్లో ఉంటే .. జిల్లా కేంద్రాలకు వెళ్లి ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారా..? అని అడిగారు. అక్కడికి జిల్లా ప్రజలు అందరినీ ప్రభుత్వ సొమ్ముతో తరలించి ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ ఎన్నికల నిబంధనను ఉల్లంఘించటమేనని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఈ విషయంలో జోక్యం చేసుకుని, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనను వెంటనే నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. కాగా, ప్రభుత్వ సొమ్ముతో సిఎం రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం ఆరు జిల్లాల్లో ప్రచార సభలు నిర్వహించడంపై ఆదివారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ జాగృతి నేతలు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినితో కవిత ఫోన్‌లో మాట్లాడి ప్రజాధనం అక్రమ మార్గాల్లో ఖర్చు చేసి



ఎన్నికల్లో అనుచిత లబ్ధిపొందాలని చూస్తున్నారని వివరించారు.

## సైబర్ నేరస్తులకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ట్రేడింగ్ పేరుతో మోసం చేస్తున్న సైబర్ నేరస్థులకు సహకరిస్తూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్రలోని నవీ ముంబయిలో అరెస్టు చేశారు. కొద్ది నెలల కిందట ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరస్థులతో కలిసి అందినకాడికి దండుకున్నారు. నిందితులపై సైబర్ క్రైమ్‌పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిపై దేశవ్యాప్తంగా మొత్తం 12 కేసులు నమోదైనట్టు పోలీసులు గుర్తించారు. అందుకు సంబంధించి శనివారం సీసీఎస్ పోలీసులు వివరాలు వెల్లడించారు. నవీ ముంబయిలోని వాషి ప్రాంతానికి చెందిన రవి కుమార్‌లాల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఏపీకే ఫైల్ ద్వారా పూణేకు చెందిన విరాజ్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు)తో కలిసి బ్యాంక్ ఆఫ్ బరోడా అకౌంట్‌ను ఆపరేట్ చేయడంలో సైబర్ నేరస్థులకు సహాయం చేశాడు. మరో నిందితుడు శివేంద్ర అశోక్‌సింగ్ 'మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్' (మోసాలకు ఉపయోగించే అకౌంట్లు) తెరిచి, వాటిని సైబర్ నేరస్థులకు సరఫరా చేశాడు. ఇద్దరు నిందితులు సైబర్ నేరస్థులతో చేతులు కలిసి నగరానికి చెందిన 53 ఏండ్ల వృద్ధున్ని టార్గెట్ చేశారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలని, వాట్సప్ ద్వారా పరిచయం చేసుకున్నారు. ఈ ఏడాది ఆగస్టు 13 నుంచి 28 వరకు ట్రేడింగ్ పేరుతో రూ.12,30,000 డిపాజిట్ చేయించుకున్నారు. వారిపై అనుమానం వచ్చిన వృద్ధుడు తాను పెట్టిన డబ్బులను తిరిగివ్వాలని డిమాండ్ చేయడంతో, మరికొంత డబ్బులు పెట్టుబడిగా పెడితే తిరిగి డబ్బులు ఇస్తామని, లేకపోతే పెట్టిన డబ్బులను కోల్పోతారని బెదిరించారు. మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. అన్ని కోణాల్లో విచారించిన ఇన్‌స్పెక్టర్ పి.ప్రమోద్ కుమార్ నేతృత్వంలోని బృందం, ఎస్ఐ షేక్ అజీజ్, ఇతర సిబ్బంది.. దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరస్థులకు సహకరిస్తున్న నిందితులను అరెస్టు చేశారు.

## తెలంగాణలో భారీ భూ స్కామ్ జరుగుతోంది.. రాహుల్ గాంధీకి కెటిఆర్ లేఖ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ(హిల్ట్ పి) అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నదా..? అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి కెటిఆర్ బహిరంగ లేఖ రాశారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన హిల్ట్ పి విధానం వల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కెటిఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే, కొత్త హిల్ట్ పి కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం(ఎస్ఆర్ఒ) విలువలో కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే చాలు అని ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తుందని ఆరోపించారు ప్రక్రియలో పారదర్శకత లేదు వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కెటిఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకత లేదని, కేవలం డబ్బులు దండుకోవాలని మాత్రం వలననే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ (ఒఆర్ఆర్) వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించాలనే ఈ విధానం లక్ష్యం పేరు చెప్పి తప్పుడు దారిలో లక్షల కోట్ల తెలంగాణ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్లాన్ వేసిందని ఆరోపించారు. పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యం అయితే, ఇది మొత్తం పరిశ్రమలకు ఒక పాలసీ నిర్ణయంగా కాకుండా పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం, ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల ట్రాన్స్‌ఫర్‌కి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడవు నిర్ధారించకపోవడం, పరిశ్రమలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటించకపోవడం వంటి అనేక లోపభూయిష్ఠమైన పాలసీని కేవలం డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా తీసుకువచ్చిందని పేర్కొన్నారు. తరలించాలనుకునే పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం గుర్తించలేదని, ఈ భూముల ట్రాన్స్‌ఫర్ వలన కలిగి ఆవరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని కెటిఆర్ లేఖలో ప్రస్తావించారు. దీనివల్ల నగరంలో కొత్త పారిశ్రామికాభివృద్ధికి బదులుగా, పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విధానం కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు, పలుకుబడి గల రియల్ ఎస్టేట్ గ్రూపులు, ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలకు, కుటుంబంలోని వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందించబడిందని ఆరోపించారు. ఈ అవినీతికి రాహుల్‌గాంధీ అడ్డుకట్ట వేయాలి బిఆర్ఎస్ ప్రభుత్వం భూ వినియోగ మార్పిడికి పారిశ్రామిక యూనిట్లు ఎస్ఆర్ఒ విలువలో 100 నుండి 200 శాతం చెల్లించాలని కఠినమైన నిబంధనలను అమలు చేసిందని కెటిఆర్ గుర్తు చేశారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు సరైన పరిహారం అందేలా చూసుకుందని వివరించారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనలు తొలగించి, తెలంగాణను కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నేతల అనుచరులకు ఎటిఎంగా మార్చేశారని



విమర్శించారు. పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి ఇప్పటివరకు తెలియకుంటే కనీసం ఇప్పుడైనా తెలంగాణలో జరుగుతున్న ఐదు లక్షల కోట్ల అవినీతి స్కామ్‌ని అడ్డుకోవాలని రాహుల్‌గాంధీని కోరారు. లేకుంటే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే తనకు తన పార్టీకి భాగస్వామ్యం ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితోనే ఈ ఐదు లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతున్నదని భావించాల్సి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని, ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. తన బహిరంగ లేఖకు సమాధానం ఇవ్వాలని, తెలంగాణ ప్రజల ఆస్తులను కాపాడాలని కెటిఆర్ డిమాండ్

## జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతి ఎన్నికల నామినేషన్, మొదటి విడత స్క్రూటినీ ప్రక్రియలు పారదర్శకంగా సాగేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదివారం మావల మండల ఎంపీడీవో కార్యాలయం, అలాగే ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన పరిశీలనలో ఆయన అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి నుండి ఆదిలాబాద్ గ్రామీణ, మావల, బేల, జైనథ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్ మండలాల్లో రెండవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంద ని తెలిపారు. అభ్యర్థులందరికీ హెల్ప్‌డెస్క్‌ల ద్వారా పూర్తి మార్గదర్శకం, అవసరమైన పత్రాల వివరాలు స్పష్టంగా అందించాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు ఎదుర్కొనే సందేహాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల వద్ద అభ్యర్థులు తమ నామినేషన్‌కు అవసరమైన పత్రాలు, ఫార్మాలిటీల గురించి పూర్తి వివరణ పొందేలా చూడాలని అన్నారు. స్క్రూటినీ సమయంలో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో మావల మండల ప్రత్యేక అధికారి రాజలింగు, తహసీల్దార్ వేణు, ఎంపీడీఓ కృష్ణవేణి, ఇంద్రవెల్లి ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఉట్నూర్ ఎంపీడీవో రామ్ ప్రసాద్, సంబంధిత ఆర్ఓలు, అధికారులు, అభ్యర్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరికలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం సాత్నాల మండలం వేడిగూడ (ఆర్ ) గ్రామంనుండి స్థానిక కాంగ్రెస్ నాయకులు దినేష్ ,రవీందర్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, శ్యాం, రామన్న ఆధ్వర్యంలో పలువురు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బేల మండలం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం బేల గ్రామ సంచాయతీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావర్ పరిశీలనలో సర్పంచ్ అభ్యర్థిగా పోట్లి వైశాలితో పాటు పలువురు వార్డ్ మెంబర్ అభ్యర్థులను ఖరారు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గిమ్మ సంతోష్ రావు, మునిగెల విఠల్ , రాందాస్ నాక్లే, మినుకు నారాయణ రెడ్డి , అల్చెట్టి నాగన్న, శ్రీలేఖ, రాంరెడ్డి, దేరాకృష్ణా రెడ్డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం, నిర్లక్ష్యమే బస్సు ప్రమాదానికి కారణం.

**వాహనాల వేగ నియంత్రణకు మరింత అవగాహన, స్పీడ్ లేజర్ గన్ వినియోగం.**
**హైదరాబాద్ నుండి గోరకపూర్ వెళ్తున్న ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు**
**బస్సు కండక్టర్, 4 సం” బాలుడు మృతి, బాలుడి, తల్లిదండ్రులకు గాయాలు.**
**నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై**
**నేరేడిగొండా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.**
**ప్రమాద స్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





అమృత తెలంగాణ అదిలాబాద్ న్యూస్ వాహన ప్రమాదాలకు అతివేగం కారణమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు ఉదయం దాదాపు నాలుగున్నర గంటల సమయంలో హైదరాబాద్ నుండి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్పూర్ కు వెళ్తున్న ప్రైవేటు సింగ్ ట్రావెల్స్ బస్సు, నేరేడు గుండా మండలం బోత్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ మరియు నాలుగు సంవత్సరాల బాలుడు మరణించారు. బాలుడి తల్లిదండ్రులకు తీవ్ర గాయాలు కావడంతో, ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో మరియు నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాన్ని నడిపి బస్సు రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనం మధ్యలోకి వెళ్లి తెలిసి ప్రయాణికులు అడ్డు చెబుతున్న ప్రమాదానికి గురి చేయడంతో, ఇద్దరి మరణం సంభవించడంతో, బాలుడి తండ్రి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు డ్రైవర్ గోవింద్ ప్రసాద్ జైస్వాల్ పై కేసు నమోదు చేయడం జరిగింది. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించి నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్ల ప్రమాదానికి గురవుతారని, అతివేగం ప్రాణాపాయమని తెలియజేశారు. జిల్లాలో ప్రమాదాలకు

గురవుతున్న ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిరంతరం వాహనదారులు హెచ్చరిక బోర్డులు ఉన్న ప్రదేశాలలో వేగాన్ని నియంత్రించి వాహనాలను నడపాలని సూచించారు. ప్రమాదంలో

మరణించిన వారి వివరాలు

గోరఖ్పూర్ కు చెందిన రవి సింగ్, కండక్టర్. డిప్పున్ నిషాద్ (4) బాలుడు. ప్రమాద సంఘటన స్థలంలో జిల్లా ఎస్పీ తో పాటుగా ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి హరింద్ర కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని గడపాలి.

**సుదీర్ఘ కాలం పాటు సేవలందించి పదవి విరమణ పొందిన అధికారికి ఘన సత్కారం.**
**41 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థలో సేవలందించిన పిసిఆర్ “ఎస్సై కె నర్సయ్య” పదవి విరమణ కార్యక్రమం.**
**కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలతో సత్కరించి, బహుమతి ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ.**
**ఉద్యోగంలో చేసిన సేవలకు గాను సేవా పథకం, ఉత్తమ సేవా పథకం తో సత్కరించిన ప్రభుత్వం.**
**సంఘవిద్రోహశక్తులతో పోరాటంలో కీలక పాత్ర పోషించిన అధికారి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆయురారోగ్యాలను కాపాడుకుంటూ ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. పోలీసు ముఖ్య కార్యాలయం నందు పదవీ విరమణ పొందుతున్న పిసిఆర్ ఎస్ఐ కే నర్సయ్య ను కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి, ప్రభుత్వ వాహనంలో ఇంటికి సాదరంగా సాగనంపారు. దాదాపు 41 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థలో సంఘవిద్రోహశక్తులతో పోరాటంలో మరియు శాంతి భద్రతల పరిరక్షణలో సేవలు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ కె నర్సయ్యను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం వ్యాయామం, యోగా నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

పిసిఆర్ ఎస్ఐ కే నర్సయ్య

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన కే నర్సయ్య, 1984 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి అంచలంచలుగా 2000 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్, 2010 సంవత్సరంలో ఏఎస్ఐ, 2020 సంవత్సరంలో ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. ఉద్యోగం ప్రారంభం నుండి చురుకుగా ఉంటూ అధికారుల మన్ననలు పొందిన ఎస్ఐ నర్సయ్య, సంఘవిద్రోహం శక్తులతో పోరాటంలో కీలక పాత్ర పోషించి జిల్లా ప్రశాంత వాతావరణంలో నెలకొల్పడానికి తనవంతు పాత్ర పోషించడం జరిగింది. ప్రారంభం నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తించి సర్వీస్ నందు 90 రివార్డులతో తన ప్రతిభను చాటుకున్నారు. తన సేవలకు మెచ్చిన ప్రభుత్వం 2000 సంవత్సరంలో సేవా పథకంతో, 2025 సంవత్సరంలో ఉత్తమ సేవా పథకంతో గౌరవించింది. పోలీసు వ్యవస్థ మీద ఉన్న అమితమైన గౌరవంతో తన కుమారుడిని కానిస్టేబుల్ ఉద్యోగం లో చూడాలని తనకు ప్రోత్సాహం, ఉత్తేజం ఇవ్వడంతో 2009 సంవత్సరంలో కానిస్టేబుల్ గా కే నవీన్ ఎంపిక అవడం జరిగింది. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు కుటుంబ సభ్యుల సమక్షంలో పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ చిట్యాల, వెంగ్వాపేట్ నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేవిధంగా అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఈరోజు నిర్మల్ రూరల్ ప్రాంతాల్లోని చిట్యాల, వెంగ్వాపేట్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు పరిస్థితులను స్వయంగా జిల్లా ఎస్పీ పరిశీలించారు. నామినేషన్ వేసే అప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, శాంతియుతమైన వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేవిధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎసి.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఎస్ఐ లింబాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు అప్రమత్తతోనే అడ్డుకట్ట సాధ్యం.

**రాష్ట్రంలో “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” సైబర్ నేరాలను అడ్డుకోవడానికి నూతన కార్యక్రమం ప్రారంభం**
**సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.**
**సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరులలో AI ఆధారిత మోసాలు, కస్టమర్ కేర్ ఫ్రాడ్,**
**లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ ముఖ్యమైనవి**
**ఈవారం 25 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**
**సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కి సంప్రదించాలి.**
**డిసెంబర్ మొదటి వారం నుండి జిల్లా వ్యాప్తంగా**
**ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సైబర్ నేరాలను ప్రజల అప్రమతతోనే అడ్డుకట్ట వేయగలమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నవీన పద్ధతులను ప్రజలకు అవగాహన కల్పించాలని సదుద్దేశంతో, రాష్ట్రంలో నూతనంగా ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ అనే పేరుతో నూతన కార్యక్రమాన్ని డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభిస్తున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయానికి 25 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. దేశంలో మరియు రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరులలో ముఖ్యమైనవి ఏఐ ఆధారిత మెసేజ్, డేటింగ్ యాప్స్ మోసాలు, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సెక్స్టార్షన్, బ్లాక్మెయిలింగ్, ఓటిపి ఫ్రాడ్, కేవైసీ అప్డేట్ ఫ్రాక్స్, లాంటివి ప్రస్తుత సమాజంలో చాలామంది అమాయకులను మోసగిస్తున్న సైబర్ నేరగాల పద్ధతులు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చుని ఆర్థిక నేరాలలో వీలైనంత ఆర్థిక నష్టాన్ని జరగకుండా ఆపవచ్చుని తెలిపారు. సైబర్ నేరాలలో గోల్డెన్ హావర్ ముఖ్యమైనదని జాతీయ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ లేదా వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేసినట్లయితే ఆర్థిక నేరాలలో మోసపోయిన డబ్బు తిరిగి ఎక్కువ శాతం వచ్చేలా అవకాశాలు ఉంటాయని తెలిపారు.

ఈవారం జిల్లాలో సైబర్ ద్వారా నమోదైన పలు ఫిర్యాదుల వివరాలు.

ఆదిలాబాద్ ఒకటో పట్టణాల పోలీస్ స్టేషన్ కి చెందిన వ్యక్తి ఇన్స్టాగ్రామ్ నందు దుస్తులు కొనుగోలు చేసి రూ 1850 నకిలీ వెబ్సైట్ ద్వారా చెల్లించగా, అతని అకౌంట్ నుండి 29600 రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది.

నేరేడిగొండా మండలానికి చెందిన వ్యక్తి కి లోన్ అందజేస్తామని ఫోన్ ద్వారా ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని తెలపగా బాధితుడి వద్దనుండి రూ 3000 ను తస్కరించడం జరిగింది.

ఉట్నూర్ బిజినెస్ మరియు పార్ట్ టైం జాబ్ అంటూ టెలిగ్రామ్ మెసేజ్ ద్వారా మహిళలకు సంప్రదించిన సైబర్ నేరగాళ్లు మహిళ వద్దనుండి కొన్ని టాస్కులు కంప్లీట్ చేయాలి అంటూ 50వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది.

ఆదిలాబాద్ పట్టణంలోని మహిళకు పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తామని మహిళ వద్ద నుండి మోసం చేసి 4500 రూపాయలను తిరస్కరించడం జరిగింది.

మావల మండలంలో వాట్సాప్ లో వచ్చిన ఎస్బిఐ యోనో పేరుతో వచ్చిన నకిలీ ఏపీకే ఫైల్ ద్వారా బాధితుని అకౌంట్ నుండి 7వేల రూపాయలు సైబర్ నేరగాళ్లు దొంగలించడం జరిగింది.

## జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సమీక్ష సమావేశం..హాజరైన జిల్లా ముఖ్యనేతలు, కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని %అస్త్రశీం% గార్డెన్ లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ శ్రేణులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పలువిషయాలను చర్చించారు. సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆసిఫాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాజీ ఎంపీ సోయంబాపూరావ్ గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య డిసీసీబిచైర్మన్ అడ్డి భోజరెడ్డి మాజీ బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి , సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి సుజాత , గణేష్ రెడ్డి, బోథ్ , ఇచ్చోడ మార్కెట్ కమిటీల చైర్మన్ లు బొడ్డు గంగారెడ్డి, కుంరం సత్యవతి కోటేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు తడిసేన వెంకట్ రెడ్డి, మల్లెపూల సత్యనారాయణ, అంబకంటి అశోక్, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై అతిధులు ప్రసంగిస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# మావల సర్పంచ్ అభ్యర్థిగా ధర్మపురి చంద్రశేఖర్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు:కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మావల: మావల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థిగా ధర్మపురి చంద్రశేఖర్ ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంద్రత్ సుజాత, సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి చంద్రశేఖర్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాభివృద్ధి దిశగా పనిచేసే అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ ముందుకు తెస్తోంది. మావలలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ధర్మపురి చంద్రశేఖర్ గెలుపుతో అభివృద్ధి పనులకు నాంది పలికేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా చైర్మన్ అంబకంటి అశోక్ తాజా మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రహీం ఖాన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసిన వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు మావల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం..




భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 127 వ ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని పహాడీ నగర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రమేష్ హాజరయ్యారు. ఈ వైద్య శిబిరం నందు భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా బీపీ షుగర్ , న్యూరోపతి, బి ఎండి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ చావా రాజ్ కుమార్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు.డాక్టర్ రోనక్ మాట్లాడుతూ ఎముకల ధృఢత్వం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వివిధ రకాల దంత సమస్యలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, క్రమం తప్పకుండా చెక్ అప్ చేసుకోవడం వల్ల దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని డాక్టర్ అశ్లేష తెలియజేశారు. తదనంతరం సిఐ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు 150 మదికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎముకలు, కీళ్ళ వ్యాధులు నిపుణులు డాక్టర్ రోనక్ దినేష్ సోనీ, దంత వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేష, హాస్పిటల్ ఇంచార్జ్ కొండల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మొదటి రోజు మందకొడిగా నామినేషన్లు



మిర్యాలగూడ అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలకు మిర్యాలగూడ డివిజన్ లో రెండవ విడత నిర్వహిస్తుండగా నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. మొదటి రోజు ఆదివారం మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయితీ లకు గాను 21 సర్పంచుల కు 394 వార్డులకు గాను 24 మంది నామినేషన్లు దాఖలు చేశారు. మండలములోని యాద్గారిపల్లి, వాటర్ ట్యాంకు తండా, ఐలాపురం క్లాస్టర్ల పరిధిలో 3 గ్రామాల చొప్పున ఉన్న ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు. తుంగపాడు క్లస్టర్ పరిధిలో ఒక్క నామినేషన్ దాఖలు చేశారు. ఆలగడప, గూడూరు, కొత్తగూడెం, రాయినిపాలెం, శ్రీనివాస్ నగర్, తడకమళ్ళ,వెంకటాద్రి పాలెం క్లాస్టర్లలో రెండు చొప్పున ఉట్లపల్లి, జప్తి వీరప్పగూడెం క్లాస్టర్లలో మూడు చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి. సోమవారం మంచి రోజు ఉండటంతో ఎక్కువమంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నది.

చివరి రోజు మంగళవారం పెద్దగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం లేదని ఆయా రాజకీయ పార్టీల నాయకులు చెపుతున్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు సీపీఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



మునుగోడు.అమృత్ తెలంగాణ: పేద ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించేది సీపీఐ(ఎం) అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గం లోని సర్పంచ్, వార్డు సభ్యులుగా సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని నియోజవర్గంలోని ప్రజలను కోరారు. సీపీఐ(ఎం) పోటీ చేసే స్థానాలలో గెలిపించేందుకు పేద ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. ప్రజలను మోసం చేసేందుకు వచ్చే ప్రజాప్రతినిధులు డబ్బులతో ప్రజల్ని ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకునేందుకు వచ్చిన వారికి ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని అన్నారు. ఎన్నో సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నెత్తి పోరాటం చేసిన నాయకులకు ప్రజలలో మంచి ఆదరణ ఉన్నదని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎర్ర జెండా కున్న పోరాట చరిత్ర ప్రజలలో చెదరని ముద్రగ నిలిచి ఉంటుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యమైన ప్రజలని అన్నారు. డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టే బరిలో నిలిచే నాయకులను ఓడించి, పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేసే సీపీఐ(ఎం) నాయకులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు పోరాటం చేసే ఎర్రజెండాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల కార్యదర్శిలు సాగర్ల మల్లేష్, జేరిపోతుల ధనంజయ గౌడ్, ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు,యాస రాణి శ్రీను, వడ్లమూడి హనుమయ్య, కట్ట లింగస్వామి తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు హార్వెస్టర్ దగ్ధం



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని కలమడుగు కు చెందిన జక్కుల భూమన్న హార్వెస్టర్, పంట పొలంలో ప్రమాదవశత్తు మంటలు చెలరేగి పాక్షికంగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ. 4.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. హార్వెస్టర్ ను డ్రైవర్ పంట పొలంలో నడిపిస్తుండగా ప్రమాదవశాత్తు ఇంజన్ వద్ద మంటలు చెలరేగి డీజిల్ ట్యాంకుకు వ్యాపించి పాక్షికంగా కాలింది. ఈ సమాచారం తెలుసుకున్న జన్నారం అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఫైటర్స్ ఎం.మధుకర్, డి.శివకృష్ణ,ఫైర్ ఫైటర్ టెక్నికల్ వి.ప్రశాంత్ పొలంలో సంఘటన జరిగినందున ఫైర్ వాహనంతో వెళ్లడానికి వీలులేనందున ఉద్యోగులంతా హుటాహుటిన కాలినడకన హార్వెస్టర్ వద్దకు వెళ్లిఫైర్ పరికరాలతో మంటలను ఆర్పి వేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులను పలువురు ప్రజల అభినందించారు.

# కొండగట్టులో బారి అగ్ని ప్రమాదం.

## షార్ట్ సర్క్యూట్ వల్ల 20 దుకాణాలు దగ్ధం.







జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 30: జగిత్యాల జిల్లా, కొండగట్టులో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారుగా 20 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాదం జరిగిన ప్రమాద స్థలానికి చేరుకుని, కారణాలను పరిశీలించిన మంత్రి,మాజీ మంత్రి అగ్ని ప్రమాదం ఘటనలో ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తాం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అగ్నిప్రమాదంలో బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం కావడంతో దగ్ధం అయిన దుకాణాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి , స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం దగ్ధం అయిన దుకాణాల యజమానులతో కుటుంబ సభ్యులతో మాట్లాడి వెంటనే సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున సహాయం అందే విదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మహిళ వడ్డీ లేని రుణాలు తక్షణమే అందించి వారి వ్యాపారులు పునరుద్ధరణ చేసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు జీవన్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంఘటన స్థలం నుండి కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి, మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి ప్రతిపాదన చేశారు తక్షణమే మహిళ సంఘాల నుండి వడ్డీలేని రుణాలు వెంటనే అందించాలని సూచించారు మహిళ సంఘంలో సభ్యత్వం లేకుంటే నూతన సభ్యత్వం ఏర్పాటు చేసి సహాయం అందిస్తాం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు

ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి , శాసన సభ్యులు సత్యం తెలిపారు

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన డీసీపీ



ఆమనగల్ :అమృత్ తెలంగాణ: పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఆదివారం మండలంలో ప్రారంభమైన నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. సీఐ జానకి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేష్ నేతృత్వంలో పోలీసులు అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎం ఆర్ సీ భవనంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల దాఖలు కేంద్రాన్ని శంషాబాద్ డీసీపీ రాజేష్ షాద్ నగర్ ఏసీపీ లక్ష్మినారాయణ తో కలిసి సందర్శించారు. స్థానికంగా ఉన్న పరిస్థితులు, బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ కు సంబందించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందన్నారు. అంతకు ముందు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఆమనగల్ పోలీస్ సర్కిల్ పరిధిలో నామినేషన్ కేంద్రాల్లో చేపట్టిన భద్రత చర్యలు, బందోబస్తు తదితర అంశాలను తెలుసుకొని పలు సలహాలు సూచనలు తెలిపారు.

# బ్రహ్మన్న అస్తమయం..పాడే మోసిన జాన్ వెస్లీ

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: భవన నిర్మాణ రంగంలో తనో తాపీ మేస్త్రి.. తాపీ, రోడ చెక్క తిప్పితే గాని కుటుంబం గడవని పరిస్థితి. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి తనో పెద్దన్న. వారి హక్కుల కోసం పరితపించారు. కార్మిక వర్గాన్ని ఉద్యమ రంగంలోకి నడిపించారు. అప్పటివరకు తాపీ మేస్త్రి రంగానికే పరిమితమైన బ్రహ్మన్న వామపక్ష భావాజాలానికి ఆవకేశతులై సీఐటీయూ రంగంలో కీలక శక్తిగా ఎదిగారు. ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యల పరిష్కారం అవుతాయని నమ్మిన బ్రాహ్మణ 1999 నుండి సీఐటీయూ పనిచేస్తూ వస్తున్నారు. ఈ మధ్యకాలంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ.. పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల కార్మిక వర్గం శోకసంద్రమైంది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి పి యాదయ్య, సిఐటీయూ, ఇతర కార్మిక సంఘాల నేతలు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయంపై పుష్పకృత్యాలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన త్యాగాలను కొనియాడారు.

సుదీర్ఘ కాలం సీఐటీయూ రంగంలో..

2000 సంవత్సరం నుంచి బ్రహ్మన్న సీఐటీయూ రంగంలో కీలక భూమిక పోషించారు. బ్రహ్మన్న జీవితం కార్మిక వర్గానికి అంకితం చేశాడు. 2000 సముద్రంలో యాచారం సీపీఐఎం శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సీఐటీయూ యాచారం మండలం కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా పని చేశారు. సీపీఐఎం యాచారం మండల కార్సయదర్శిగా పని చేశారు. నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాల్లోని అన్ని గ్రామాలు బైక్ యాత్రలు చేసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున కార్మిక రంగాన్ని సమీకరించారు.

జెడ్పీటీసీ అభ్యర్థిగా..

యాచారం మండలంలో పార్టీ బలోపేతం చేయడంలో బ్రహ్మన్న కీలకపాత్ర పోషించారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో యాచారం బీసీ మహిళకు రిజర్వు కావడంతో ఆయన సతీమణి పెండ్యాల రాజేశ్వరిని యాచారం సీపీఐఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. అదే సంవత్సరం మండల, జిల్లా పరిషత్తుకు జరిగిన ఎన్నికల్లో యాచారం జెడ్పిటిసిగా బ్రహ్మయ్య సీపీఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. అధికారం



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు గట్టి పోటీ ఇచ్చారు. ఇటీవల జరిగిన సిఐటీయూ జిల్లా మహాసభల్లో ప్రధాన బాధ్యతలనుంచి తగ్గారు.

కార్మిక వర్గంలో పనిచేస్తున్న బ్రహ్మన్న ప్రజా కళల పట్ల అమితమైన అభిమానం, మక్కువ చూపేవారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉ ద్యమాలు నిర్వహించడమే కాకుండా కళారూపాల ద్వారా మరింత చైతన్య మందులు చేయాలని సంకల్పించారు ఈ కోవలోనే ఆయన రచయితగా మారారు అనేక పాటలు రాసి కార్మిక వర్గంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజానాట్యమండలి కళాకారులకు తన పాటలను రచనల ద్వారా అందిస్తూ మరింత ప్రోత్సహించేవారు.

బ్రహ్మన్న పాడే మోసిన జాన్ వెస్లీ

కార్మిక వర్గ పక్షపాతి సీపీఐ(ఎం) నాయకులు పెండ్యాల బ్రహ్మన్న మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంతాపం వ్యక్తం చేశారు. తన స్వగ్రామమైన గాండ్లగూడలో ఆదివారం జరిగిన బ్రాహ్మన్న అంత్యక్రియలో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి యాదయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ తో కలిసి బ్రహ్మన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బ్రహ్మన్న పాడేను సిపిఎం జిల్లా కార్యదర్శి పి యాదయ్య తో కలిసి మోశారు. బ్రహ్మన్న మరణం పట్ల దిగ్బ్రంతి వ్యక్తం చేశారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు




హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నారని హుస్నాబాద్ ఏసీపి సదానందం అన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికి ఆదివారం హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొనాలని సూచించారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించారు. ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత మండల తహసీల్దార్ మరియు పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు ఉన్నా తక్షణమే నంబర్ 8712667352 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అల్లర్లు సృష్టించాలని చూసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్సై అభిలాష్, ఎ.ఎస్సై మనమ్మ , మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిక్కచ్చిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కఠినంగా అమలు చేయడంతో పాటు,ప్రలోభాలను నివారించేందుకు జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల్లో అభ్యర్థులు,వారి అనుచరులు డబ్బు పంచడం,ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం,కుల సంఘాలకు డబ్బు పంచడం,గ్రామ అభివృద్ధి పేరుతో డబ్బులు అడగడం,ఆశాచూపడం వంటి చర్యలపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో జరిగేలా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు, మండలాల వారిగా ఎఫ్ ఎస్ టి బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం ఎన్నికలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.



# అన్ని సర్పంచ్ స్థానాలు మనమే కైవసం చేసుకోవాలి


హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో సర్పంచ్ లు మనవే ఉండేలా అందరూ కలిసి సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుస్నాబాద్, రూరల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 3 న హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన అనంతరం పట్టణంలో జరిగే బహిరంగ సభ ఏర్పాట్లు ,సర్పంచ్ ఎన్నికలపై నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. సీఎం పర్యటన తో హుస్నాబాద్ మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సభ కు సంబంధించిన ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు, స్టేజి ,భద్రత , తాగునీరు , జన సమీకరణకు రవాణా సౌకర్యం అధికారులు చూసుకుంటారని, ముఖ్య నేతలంతా ముఖ్యమంత్రి పర్యటన పై ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందించాలన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటి సారి హుస్నాబాద్ కి రేవంత్ రెడ్డి వస్తుండడంతో భారీ ఏర్పాట్లు చేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వచ్చిన స్టీల్ బ్యాంక్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడప జైపాల్ రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్పై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

# 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్ట్‌లలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ - నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com